మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 6 మార్చి 2025 పేజీలు 8

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ



**గద్వాల మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ, శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల లను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు సందర్శించారు. అందులో భాగంగానే ఆయా కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరీక్షా కేంద్రాల నిర్వాహకులు ఎస్పికి వివరించారు. అధికారులకు, సిబ్బందికి భద్రత ఏర్పాట్లు, జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పి తెలిపారు. డి .ఎస్పి వై మోగిలయ్య , సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,గద్వాల్ సిఐ టి.శ్రీను, గద్వాల్ టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

# క్షేత్ర స్థాయికి చేరాలి

- అన్ని వర్గాల ప్రజా అభివృద్దే ప్రధాని మోడీ లక్ష్యం
- మహబూబ్‌నగర్ ఎం.పి. డి.కె.అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు కేత్రస్థాయిలో ప్రజలందరికీ చేరాలని మహబూబ్‌నగర్ ఎంపి డి.కె. అరుణ అన్నారు. అన్ని వర్గా ప్రజల అభివృద్ధే ప్రధాని నరేంద్రమోడి లక్ష్యమని పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించుటలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు స్థానిక ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.కె.అరుణ మాట్లాడుతూ సబ్సిడీతో కూడుకున్న అన్ని స్కీమ్స్ క్షేత్రస్థాయికి చేరాలి. అన్ని వర్గాలు అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి అని నమ్మిన నాయకుడు మోడీ 18 కుల, చేతివృత్తులకు విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధికి రూ.10 లక్షల వరకు లోన్స్ ఇస్తున్నారు. %జూఎ% విశ్వకర్మ యోజన పథకం క్షేత్ర స్థాయిలో మరింత అమలు కావాలి.

మిగతా 2లో

# అత్యధిక సంఖ్యలో ముదిరాజ్‌లు

- కులగణనతో అధికారికంగా వెల్లడి
- ముదిరాజ్ కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారి కులగణన సర్వే అధికారికంగా జరిపి ముదిరాజ్ లే అత్యధికం అని అధికారికంగా తేల్చి చెప్పారని, సర్వే చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ అధిష్టానం రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. శంషాబాద్ లో నిర్వహించిన ముదిరాజ్ కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్, కాసాని వీరేశ్ ముదిరాజ్, ఇతర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజ్ ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ ల సంఖ్యను అధికారికంగా ప్రకటించి, రాజకీయాలలో వారి శాతానికి తగ్గట్టు సీట్లను కేటాయిస్తామని తెలియజేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా 2లో

## ఎస్ఎల్ బిసి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష

- 12వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు, ఇంకా లభించని ఆచూకీ
- డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బుదవారం ఎస్ఎల్ బిసి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో, సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సమీక్షా సమావేశంలో సహాయక బృందాలు కొనసాగిస్తున్న పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనా తో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోనీ శిథిలాలను తొలగించడం జరిగిందని, రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ శిథిలాలను తొలగిస్తూ గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని, ది వాటరింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్ ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని టన్నెల్

మిగతా 2లో

## చదువుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు

- పదిలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి
- అమ్మ ఆదర్శ పేరుతో పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు ప్రాధాన్యత ఇచ్చి చరిత్రలో ఎన్నడ లేనివిధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి అన్నారు బుధవారం కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు జిఎంఆర్ సేవా సమితి ద్వారా ప్రత్యేకంగా తయారు చేయించిన స్టడీ మెటీరియల్ ఎమ్మెల్యే పంపిణీ చేసి అనంతరం కాలినడకన పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, పాఠశాలలో మౌలిక వసతులను పట్టించుకోలేదని, పదేళ్ల పాలనలో టీచర్ల నియామకాలను చేపట్టలేదని, విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు



అధిక నిధులు కేటాయించడంతో పాటు 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, 15 ఏళ్ల తర్వాత సుమారు 19,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, స్కూలు ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ చేశామని, పదేళ్లలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని

మిగతా 2లో

## క్షేత్ర స్థాయికి చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకం అమలులో అధికారులు మరింత చొరవ చూపాలి. అర్హులు అర్జి పెట్టుకున్నా, అధికారులు పర్యవేక్షణ పెంచాలి . ఔత్సాహికులకు శిక్షణ ఇప్పించడంలో జిల్లా అధికారులు దృష్టి పెట్టాలి వచ్చిన దరఖాస్తుల విషయంలో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం. చేయొద్దు. బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంతో విశ్వకర్మ పథకం లక్ష్యం నీరుగారే అవకాశం ఉన్నది. లబ్ధిదారుల అనుమానాలను ఇవాళ నివృత్తి చేయడం సంతోషకరం అన్నారు. ఈ పథకం అమలులో అర్హులకు శిక్షణ ప్రాముఖ్యమైనది, విశ్వకర్మలో లబ్ధికోసం వచ్చే వారి పట్ల మీసేవ, బ్యాంకుల వారు నిర్లక్ష్యం చేయొద్దు అని ఆదేశించడం జరిగింది అన్నారు. విశ్వకర్మ పథకం ప్రాముఖ్యతను అధికారులు గుర్తించి సంపూర్ణంగా అమలు చేయాలి. విశ్వకర్మ పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని చేతి వృత్తులను ప్రోత్సహించాలి. అన్నీకులాల వారు %ఱ% పథకం కింద లబ్ధి పొందొచ్చు. అర్హులకు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం లోన్స్ ఇస్తున్నది. బ్యాంకర్లకు క్లియరెన్స్‌లో లోపాలు గుర్తించాలని అదేశించాము. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆఆర్థిక ప్రగతి సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఉమ్మడి జిల్లా ప్రజలకు కేంద్రప్రభుత్వ పతకంపై అవగాహన కల్పించేందుకే ఈ అవగాహన సదస్సు నిర్వహించామన్నారు.

## రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ముదిరాజ్‌లు

(మొదటి పేజీ తరువాయి)



కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు పెద్ద పీట వేస్తున్నదని, ముదిరాజ్ సోదరులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందుకు గాను పలు ముదిరాజ్ సభలకు ఒక్క పిలుపుతో వేలాదిగా ముదిరాజ్ లు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నేతలు యన్.పి వెంకటేష్ , అందే బాబయ్య, కోళ్ళ వెంకటేష్, ముదిరాజ్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ఎల్ బిసి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)



రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు సమన్వయంతో నిరంతరం శ్రమిస్తున్నాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలుతో పాటుఢిల్లీ నుండి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం, టన్నెల్ ప్రమాద ప్రదేశంలో రోబోటిక్ సేవల కొరకు హైదరాబాద్ కు చెందిన ఎన్వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్లోకి వెళ్లినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్ ల ద్వారా బురదను తొలగించే పనులు ఎస్డిఆర్ఎఫ్ బృందాల ద్వారా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్ లో పల ఉన్న టన్నెల్ బోరింగ్ మిషన్ పై పేరుకుపోయిన మట్టిని తొలగించేందుకు వాటర్ జెట్ ల ను ఉపయోగించుకున్నట్లు వాటి పనితీరును అధికారులకు డెమో ద్వారా వివరించారు. కన్వేయర్ బెల్టు పునరుద్ధరించామని దానికి సంబంధించిన కమీషనింగ్ పని పూర్తి చేస్తున్నట్లు, రెస్క్యూ ఆపరేషన్ లో ఎదుర్కొంటున్న ఆటంకాలను అధిగమిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు వివరించారు. టన్నెల్ లోపల వెంటిలేషన్, లైటింగ్ సదుపాయాలను ముందుకు పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లక్నో డైరెక్టర్ అయోధ్య ప్రసాద్ తప్లియాల్, హైదరాబాదు డైరెక్టర్ శైలేంద్ర కుమార్, దక్షిణ మధ్య రైల్వే డివిజన్ మెకానికల్ ఇంజనీర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో గత పాలకులు పదేళ్లు అధికారంలో ఉండి, కనీసం డిగ్రీ కాలేజ్‌ను ఏర్పాటు చేయలేకపోయారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలని, పదవతరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని, విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుందని తెలిపారు, చదువుకుంటే ప్రపంచాన్ని చేయించ వచ్చుని అన్నారు, తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చామని ఎంఎల్ఏ ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా, పాఠ్యపుస్తకాల నుండి క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ క్లాసులకు అనుసంధానమయ్యేలా నిపుణులైన అధ్యాపకులతో తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ తయారు చేయించడం జరిగిందని, ఈ స్టడీ మెటీరియల్ ను మండల విద్యార్థులతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని 10 తరగతి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బహుజనులకు మంత్రి పదవులు ఇవ్వాలి

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి బీసీలకు ఇవ్వాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** బహుజనుల వాటా ప్రకారం 15 మంత్రి పదవులు ఇవ్వాలని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవిని బీసీలకు ఇవ్వాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.బుధవారం కోయిల్ కొండ మండలం ఆచార్యాపూర్ గ్రామంలో బీసీ కులాల చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం తెలంగాణ రాష్ట్రం నుంచే ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాష్ట్రంలో బీసిని సీఎం చేయాలని,జనాభా నిష్పత్తి ప్రకారం బహుజనులకు రాజ్యాధికారంలో వాటా దక్కలన్నారు.కుల గణన వివరాలు బహిర్గతపర్చాలన్నారు.దేశంలో విద్య, వైద్యం జాతీయం చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక నాయకులు బొయుని మహేష్ యాదవ్,బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ఎంపీ డీకే అరుణకు జీవీఎస్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లాలో ఎస్టి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదరర్శి జీ రవీందర్ నాయక్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ స్టడీ సర్కిల్ 22, ఎస్సీ స్టడీ సర్కిల్ 12 ఉన్నాయని,గిరిజన నిరుద్యోగ విద్యార్థుల కోసం రంగారెడ్డి జిల్లాలో తప్ప ఎక్కడ లేదని తెలిపారు. జిల్లాలో భోజన వసతితో కూడుకున్న ఎస్టీ స్టడీ ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు.ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నరేష్ నాయక్, రమేష్ నాయక్, కార్తీక్ పాల్గొన్నారు.

## ఇసుకపై నిషేధం ఎత్తివేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఇసుక పై నీషేధం ఎత్తి వేయాలని, ఉచితంగా సరఫరా చేయాలని కోరుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం అదనపు కలెక్టర్ మోహన్ రావుకు వినతి పత్రం అందజేశారు. అంతకన్నా ముందు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు, వరదగాలన్న మాట్లడారు.ఇసుక దొరకనందున భవన నిర్మాణ రంగంపై ఆధారపడి పనిచేస్తున్న 33 రకాల కార్మికులు ఉపాధి కోల్పోయి బతుకు దెరువుకు వలసలు వెళుతున్నారని తెలిపారు. భవనాలు, నిర్మాణాలు ఆగిపోవడంతో తాపీ మేస్త్రీలు, ప్లంబర్సు, ఎలక్ట్రిషన్లు ,స్టోన్ కట్టర్స్ ,వెల్డర్స్, వడ్రంగులు ,స్లాబ్ మేస్త్రీలు, మిల్లర్లు, పెయింటర్లు ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులెదు రకొంటున్నారని వివరించారు. అదనపు కలెక్టర్ మోహన్ రావు స్పందిస్తూ 15 రోజుల్లో ఇసుక సమస్య పరిష్కారం అవుతుందని ,డి సి ఎల్ తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి పెండింగ్ క్లైంల సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బుడ్డన్నా,కృష్ణయ్య, పడాల వెంకటయ్య, వరద లక్ష్మయ్య, నర్సింహులు ,మధు పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమైనవి. మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి చాలా ఉత్సాహంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాయడం జరిగింది మొత్తం విద్యార్థులు 227 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా మరికల్ ఎస్సై రాము 144 సెక్షన్ నిర్వహిస్తున్నమని తెలిపారు.

## ఉపాధి పనివారికి ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ధర్పల్లి,గురుకుంట గ్రామపంచాయతీల పరిధిలో బుధవారం ఉపాధి హామీ కూలీలకు ఎంపీడీవో జయరాం నాయక్,ఏపీవో జ్యోతి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధి పని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న కారణంగా ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని,ఉదయం వేళలో త్వరగా పనికి వచ్చి మధ్యాహ్నం సమయం వరకు ఇంటికి వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గండీడ్ మేజర్ న్యూస్:** జంగం రెడ్డిపల్లి గ్రామంలో 3 లక్షల 75 వేల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు,1 లక్ష 25 వేల రూపాయలు ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులతో సమగ్ర అభివృద్ధి చెందుతుందని, రానున్న రోజులలో మరిన్ని నిధులు తీసుకోవచ్చు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామాలలో నిర్మించిన స్మశాన వాటికలు,డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు,సిసి రోడ్ల నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని గ్రామాలలో వాటిని నిర్మించి గ్రామ స్వరాజభివృద్ధికి కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏ.వి.రాములు, గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు వెంకటేశం,బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు నరహరి రెడ్డి,రాజు, ఉపాధ్యక్షులు మల్కయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటెమ్ వెంకటయ్య,మాజీ సర్పంచ్ హనుమంతు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు అంజిలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్యూ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లమల వాసి బాబునాయక్ నియామకం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర డ్యూ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం దేవులతండా గ్రామానికి చెందిన బాబు నాయక్ ను నియమించారు. ఇండియా డ్యూ బాల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్ ఈ మేరకు బుధవారం నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా బాబునాయక్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నల్లమల ప్రాంతంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రీడాకారులకు డ్యూ బాల్ క్రీడల్లో రాణించేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేలా కృషి చేస్తానన్నారు.

## డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన వర్ధన్ సైదులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో డివైఎఫ్ఐ సభ్యత క్యాంపియన్ ను జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని యువకులను సభ్యత్వం చేయిస్తూ వారితో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య,వైద్యం, పూర్తిస్థాయిలో అందరికీ అందేలా ఉండాలని డివైఎఫ్ఐ కృషి చేస్తుందని అన్నారు.నేటి పాలకులు విద్య వైద్యాన్ని గాలికి వదిలేసారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుద్యోగికి,నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పరిశ్రమలను స్థాపించి స్థానిక యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పాలకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమయ్య సాయి, వెంకటేష్, మనోజ్, తరుణ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణి



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ఎంపీడీవో సాయి ప్రకాష్ ఓ ఆర్ ఎస్, మంచినీళ్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు, ఉపాధి కూలీల సౌలభ్యం కోసం గ్రీను నెట్ సైతం ఏర్పాటు చేశారు. ఉపాధి కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో సాయి ప్రకాష్ టెక్నికల్ అసిస్టెంట్ సిద్దేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, మేటి అంజనేయులు మరి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి - అదనపు కలెక్టర్ పి అమరేందర్

### - పది పరీక్షల నిర్వహణలో పూర్తి స్థాయి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదే - డిఇఓ ఏ. రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా, జిల్లాలో అత్యంత జాగ్రత్తగా పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటు అధికారుల సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్‌తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలులోకి విద్యార్థులను నిశిత పరిశీలన చేసి పంపించాలని తెలిపారు. పరీక్ష హాలులోకి సెల్ ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించడం జరుగదని, బయటి వ్యక్తులను ఎవరిని కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుందని, కేంద్రాల్లో సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటు చేసిన సిసి టివి ముందు ప్రశ్న పత్రాలను నిర్ణీతసమయంలోనే ఓపెన్ చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం ఏ రోజుకారోజు జవాబు పత్రాలను పోస్టాఫీసుకు పంపించాలని, పరీక్షల విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు గాలి, వెలుతురు పుష్కలంగా వెలువడేలా చూసుకోవాలి, అన్ని ఏర్పాట్లు పక్కగా ఉండాలని ఆదేశించారు. గత పదో తరగతి పరీక్షల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో 21వ ఉత్తీర్ణత స్థానం లో ఉందని,ఈ సారి పరీక్షలో జిల్లా ను రాష్ట్ర స్థాయి ఉత్తీర్ణతలో 10వ స్థానంలోపే వచ్చేలా కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని నాగర్‌కర్నూల్ డీఈవో రమేష్ కుమార్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు ఎలాంటి అలసత్వం కానీ, ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 60 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మొత్తం 10598 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాలు తరలించడం, వాటిని పరీక్ష కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్న పత్రాలను తెర వాలని చెప్పారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నపత్రాల కోడ్‌ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలోకి ఏ ఒక్కరు కూడా సెల్ ఫోన్ తీసుకురాకుండా పూర్తిస్థాయి పర్యవేక్షణ బాధ్యతను చీఫ్ సూపరింటెండెంట్‌లే తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు ఇంకా 15రోజుల సమయం మిగిలి ఉందని, అప్పటి వరకు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెన్‌జీపీఎస్ సాధించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, నోడల్ అధికారి కుర్మయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, వెంకటయ్య పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి

### - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పై ముఖ్యమంత్రి మౌనము వీడాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటి యు కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు, తక్షణమే అంబేద్కర్ అభ యాస్తం మార్గదర్శకాలు ప్రకటించాలన్నారు, ఏప్రిల్ మాసం పూర్తిగా పూలే అంబేద్కర్‌కు సంబంధించినదని చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ఏడాదికి 750 కోట్లు చొప్పున కేటాయిస్తామని రైతుబంధు రైతు బీమా వసతి కల్పిస్తామని దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములకు హక్కు పత్రాలు ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది ఇంతవరకు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం పేరిట 12 లక్షలు ఇస్తామని ఇంతవరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు, 2018 సంవత్సరం నుంచి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం లేదని తక్షణమే గ్రౌండ్ చేసిన రుణాలను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఏప్రిల్ మాసంలో పూర్తిగా మహనీయుల మాసంగా ప్రకటించి రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా కుల వివక్ష అంటరానితనం ఏ గ్రామంలో ఉన్న అధ్యయనం చేసి ప్రత్యక్ష ప్రతిఘట ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు, శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందిన నేటికీ కుల వివక్ష అంటరాని తనము కొనసాగించడం సిగ్గుచేటు అని అన్నారు, 11 నెలల క్రితం దళితుల కోసం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దళిత మహిళలు వారి హక్కులు అనే అంశంపై సెమినార్లు జిల్లా వ్యాప్తంగా మార్చి 8న నిర్వహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్, కెవిపిఎస్ మండల నాయకులు ముద్రమల్ల చంద్రయ్య వింజమూరు డేవిడ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బొల్లె జగన్ కల్వకుర్తి విజయ్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

### - సైబర్ క్రైమ్ డిఎస్పి, యన్. బి.రత్నం



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలు, సైబర్ భద్రతపై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం బుధవారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రతపై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాల ల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సైబర్ డిఎస్పి అన్నారు. అందులో బాగంగా ఈ రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు, సైబర్ నేరాలు భద్రత పై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీసు ఆద్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాల నివారణకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పీ,యన్.బి.రత్నం మాట్లాడుతూ..సైబర్ నేరాలు పని రకాలుగా ఉంటాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రం హెూం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయబ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్టేషన్ ని సంప్రదించమని తెలియజేశారు.నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్బుక్లో గాని, ఇన్‌స్టాగ్రామ్ లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో వనపర్తి టౌన్ ఎస్సై,హరిప్రసాద్, సైబర్ క్రైమ్ ఎస్సై, రవిప్రకాష్, బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బీసీ సహాయక బృందాల కోసం ప్రత్యేక భోజన ఏర్పాట్లు

### - ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్లో చేపడుతున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఎస్పీ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్బీసీ)లో సహాయక చర్యలకై ప్రత్యేకంగా వచ్చిన రెస్క్యూ బృందానికి ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు బుధవారం ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్లో చేపడుతున్న పనులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ గత 12 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొంటున్న అధికారులకు, సహాయక బృందాలకు నిరంతరాయంగా భోజనం కల్పిస్తున్న అధికారులతో, సహాయక బృందాలకు అందిస్తున్న ఆహారం విషయంపై సహాయక బృంద సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సహాయక సిబ్బందికి అందిస్తున్న ఆహారం నాణ్యత, పోషక విలువలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందిస్తున్నట్లు, సహాయక చర్యల్లో పాల్గొంటున్న రెస్క్యూ టీమ్ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రివేళల్లో భోజన సౌకర్యాలు కల్పించామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. టన్నెల్ పనులను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రెస్క్యూటీమ్ ఆపరేషన్ సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాలకు డీటీడీవో అధికారి ఫిరంగి, ఆధ్వర్యంలో చేసిన వంటకాలను, భోజన సదుపాయాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేకంగా పర్యవేక్షించి జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అధికారులు , సహాయక బృందాలతో కలిసి అక్కడే భోజనం చేశారు.

## వైజ్ఞానికంగా విద్యార్థులు రానించాలి

### - పాఠశాలలో జాతీయ సైన్స్ మేళ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం జాతీయ సైన్స్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ సైన్స్ మేళా కార్యక్రమాన్ని ఎంఈఓ భాస్కర్ సింగ్ ప్రారంభించారు. విద్యార్థులు విజ్ఞాన, వైజ్ఞానిక రంగాలలో సాంకేతిక పరికరాలను తయారుచేసి ప్రదర్శించారు. వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం జంతు శాస్త్రం, గణిత సూత్రాలు, ఆటోమెటిక్ వాటర్ డిస్పెన్సర్, హైడ్రాలిక్ లిఫ్ట్, యాంటీ తేఫ్ట అలారం, న్యూట్రల్ గమన సూత్రాల పరికరాలను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ సింగ్ మాట్లాడుతూ విజ్ఞాన, వైజ్ఞానిక రంగాలలో విద్యార్థులు రానించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు వేణాచారి, అగ్రిప్ప, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శ్రీదేవి, అనురాధ, వైదూర్యమ్మ, సునీత, వరలక్ష్మి, వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడాకారిని సన్మానించిన లిల్లీమేరీ



**మక్తల్ మేజర్ న్యూస్** వికారాబాద్ జిల్లా కొడంగల్ గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థిని ఎం. మమత గత జనవరి హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళ షూటింగ్ బాల్ ఎంపికలో పాల్గొని ,క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికై ,ఈ నెల 1 నుండి 3 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన సౌత్ జోన్ జాతీయస్థాయి సీనియర్ మహిళ షూటింగ్ బాల్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున మమత ఆడి వెండి పతకం సాధించినందుకు, నర్సింగ్ కళాశా ల విద్యార్థిని మమతను, అందుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కోచ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం రిటైర్మెంట్ తరువాత కూడా ఉచితంగా క్రీడారంగానికి సేవలందిస్తున్న గోపాలమును కొడంగల్ గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ లిల్లీమేరి, వైస్ ప్రిన్సిపల్ సునీత ఘనంగా స్వాగతం పలికిశాలువా, బొకేను అందించి ఘనంగా సన్మానించారు. కొడంగల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, డాక్టర్స్, నర్సింగ్ కళాశాల లెక్చరర్లు ,స్టాపు ,నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు సమగ్ర డేటాను త్వరితగతిన సమర్పించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు సమగ్ర డేటాను త్వరితగతిన సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశం హాల్లో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శాఖ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ నరసింహారెడ్డితో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా డ్రోన్ సర్వే ద్వారా సమగ్ర సమాచారం సేకరించినట్లు తెలిపారు.నివాస ప్రాంతాలు, పారిశ్రామిక వృద్ధి, వాణిజ్య అభివృద్ధి జరగబోయే ప్రాంతాలను గుర్తించడం జరిగేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ ప్లానింగ్, ఆరోగ్య,నీటి వనరుల నిర్వహణ, పరిశ్రమల స్థాపన తదితర అంశాలకు సంబంధించిన సమాచారం సంబంధిత శాఖల నుండి సేకరించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రస్తుత అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్ ప్రణాళికలకు అవసరమైన సమగ్ర డేటాను సమర్పించాలని ఆదేశించారు. బేస్ మ్యాప్ రూపొందించి, సంబంధిత శాఖల ద్వారా అవసరమైన వివరాలను సేకరించి, పరిశీలన అనంతరం స్టడీ మ్యాప్స్ తయారీ చేయనున్నట్లు తెలిపారు. తదనంతరం సంబంధిత శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మాస్టర్ ప్లాన్ను రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. ఆమోదిత మాస్టర్ ప్లాన్ను ప్రచురించి, ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన అనంతరం తుది ప్రణాళికను ఖరారు చేసి అమలుకు తీసుకువెళ్లేలా చర్యలు చేపడతామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు మాస్టర్ ప్లాన్ కు సంబంధించి వివరణాత్మక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖలు అందించాల్సిన సమాచారం, ఆయా శాఖల బాధ్యతలు, అనుకరించాల్సిన విధులు, ముఖ్య అంశాలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అమ్ములపొదలోకి నూతన జాగిలం "లక్కీ".

### - నూతన జాగిలం లక్కీ పేలుడు పదార్థాలను కనుగొనడంలో దిట్ట

### - జాగిలాల బృందం తో జిల్లా అంతర్గత భద్రత మరింత పటిష్ఠం - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ మొయినాబాద్ నందు 9 నెలల పాటు కఠోర శిక్షణను పొంది నారాయణపేట జిల్లాకు వచ్చిన నూతన జాగిలం లక్కీ నీ బుదవారం రోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగు రాష్ట్రాలు తెలంగాణ, త్రిపుర, బీహార్, గోవా రాష్ట్రాలకు సంబంధించిన 32 డాగ్స్ పేలుడు పదార్థాలు గుర్తించడంలో పోటీ పడగా అందులో నారాయణపేట జిల్లా డాగ్ లక్కీ కి డాగ్ హండ్లర్ పిసి భగవంతు కు గోల్డ్ మెడల్ రావడం జరిగింది అని ఆర్ ఐ నరసింహ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నూతన జాగిలం లక్కీ, డాగ్ హాండ్లర్ బాగవంతులను ఎస్పీ గారు అభినందించి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా అంతర్గత భద్రతలో కీలక పాత్ర పోషించనున్న జాగిలాల బృందానికి మరో జాగిలం లక్కీ రావడం అదనపు బలంగా మరియు సంతోషకరం అని తెలిపారు. ఈ జాగిలం లాబ్రడార్ రిట్రీవర్ జాతికి సంబంధించిన జాగిలం, ఈ జాగిలం ముఖ్యంగా పేలుడు పదార్థాలైనా టిఎన్టి, ఆర్డిఎక్స్, పీఈకె, సేఫ్టీ ఫ్యూస్, కార్డెక్స్, అమోనియం నైట్రేట్, జిలటన్ స్టిక్స్, అత్యాధునిక ఆయుధాలైన ఐఈడీలు, బాంబులను కనుగొనడంలో వీటి పనితీరు దిట్ట అని తెలిపారు. డాగ్ కు ఉండడానికి సంబంధించిన అన్ని సదుపాయాలు కల్పించాలని, ప్రతి రోజూ ఎక్ససైజ్, వాటికి కావలసిన డైట్ అందించాలని, జిల్లా పరిధిలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆర్ ఐ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ, డాగ్ స్క్వాడ్ బృందం ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి, పోలీసు జాగిలం లక్కీ, హాండ్లర్ పిసి బగవంత్ పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ నోడల్ కేంద్రంగా ఎంవీఎస్ కళాశాల ఎన్నిక



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి వికసిత్ భారత యూత్ పార్లమెంటు నిర్వహించడానికి నోడల్ కేంద్రంగా ఎం వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ మరియు సైన్స్ కళాశాల ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ వారు దేశవ్యాప్తంగా 31 కళాశాలను 202-45 విద్యా సంవత్సరానికి ఉద్దేశించిన జిల్లా స్థాయి ఉమ్మడి పాలమూరు యూత్ పార్లమెంటు కార్యక్రమాన్ని నిర్వహించే గురుతర బాధ్యతను తమ కళాశాలను వరించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి హర్షం వ్యక్తపరిచారు. యూత్ పార్లమెంటులో పాల్గొన్నదలచిన నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి,మహబూబ్నగర్కు చెందిన 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయసుగల వారు మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి అన్నారు. రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషనైనా ప్రజాస్వామ్యం పట్ల అవగాహనతో ఒక నిమిషం నిడివి గల వీడియోను అప్లోడ్ చేయాలి అన్నారు ఈ రిజిస్ట్రేషన్ ఎంత మందైనా చేసుకోవచ్చు. మార్చు 9 వరకు వీడియో అప్లోడ్ చేయాలని తెలిపారు. వీడియో అప్లోడ్ చేసిన వారి నుండి 15 మందిని ఎంపిక చేసి పోటీలో పాల్గొనే అవకాశం ఇస్తామని తెలిపారు. కార్యక్రమం కోఆర్డినేటర్లు ఎన్ సుభాషిని,డాక్టర్ నరసింహులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమం నిర్వహణకు జిల్లా స్థాయి కమిటీ రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పాలమూరు యూనివర్సిటీ ఎంఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణా పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ అధికారులు డాక్టర్ స్వరూప, బాలరాజు, ఆరిఫ్ లు సమైక్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కళాశాల అధ్యాపక, ఆధ్యాపకేదర్ బృందం ఈ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## పీఎం విశ్వకర్మ అవగహన సదస్సులో పాల్గొన్న అన్నాసాగర్ గ్రామస్థులు



**దామరగిద్ద మేజర్ న్యూస్** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన పలువురు దరఖాస్తు దారులు మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై బుధవారం మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన, పీఎం ఈజిపి పీఎం ఎఫ్ ఎం ఈ అమలుపై పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు అధికారులకు, బ్యాంకర్లకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఇప్పటి వరకు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, పెండింగ్ అప్లికేషన్స్, లబ్ధిదారుల ఎంపిక, రిజెక్షన్స్ పై ఈ సమీక్షలో కీలక చర్చలు జరిగాయి.ఈ పథకాలకు కేంద్ర ప్రభుత్వ కేటాయింపులు, బ్యాంకుల ద్వారా ఇప్పటివరకు ఇచ్చిన లోన్స్ తదితర అంశాలపై ఆరా తీసాను. తమ తమ పరిధిలో విశ్వకర్మ యోజన, పీఎం ఈ జిపి, పీఎం ఎఫ్ ఎం ఈ పథకాలకు ఇచ్చిన లోన్స్, లబ్ధిదారుల ఎంపిక పై ఎస్బీఐ, కెనరా, గ్రామీణ వికాస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ అధికారులు వివరణ ఇచ్చారు. డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో విశ్వకర్మ యోజన కింద ఔత్సాహికులకు శిక్షణ, అవగాహన కల్పించాలని.. అదే విధంగా ఈ పథకాల కింద చేసుకున్న అప్లికేషన్స్ అన్ని క్లియర్ చేయాలని, రిజెక్షన్స్ తగ్గించాలని ఆదేశించడం జరిగింది. పీఎం విశ్వకర్మ యోజన పథకం కు దరఖాస్తు దారులు సి ఎస్ సి సెంటర్లు ఒక్క రూపాయి కూడా చెల్లించ వద్దు ఒక్క దరఖాస్తులు 80 రూపాయలు ప్రభుత్వమే చెల్లిస్తుంది అని ఎవరైనా డబ్బులు తీసుకుంటే వారి వివారులు చెబితే తీగిగి చెల్లిస్తాము మా దృష్టికి తీసుకొని రావాలి అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్ నర్సింలు కుమ్మరి నరేష్ చాకలి నరేష్ వెంకటప్ప, శ్రీనివాస్, కిష్టప్ప రమేష్ హన్మంతు కుమ్మరి నరసింహ మధు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
గురువారం
6 మార్చి 2025

## ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో ఈరోజు నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం పానగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## మైసమ్మ దేవాలయానికి వేలము ద్వారా వచ్చిన ఆదాయం51లక్ష,57వేలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ పరిధిలో విలసిల్లిన ప్రఖ్యాతిగాంచిన శ్రీశ్రీశ్రీపర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం2025-2026 సంవత్సరానికి గాను బహిరంగ వేలము నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కొబ్బరికాయల టెండర్‌ను పాశం వెంకటేష్ 31లక్ష,83వేలకు దక్కించుకున్నారు. వాహన పూజ సామాగ్రి టెండర్‌ను అంకం ఆంజనేయులు14లక్షల,7వేలకు దక్కించుకున్నారు.పూలు పూలదండల టెండర్‌ను అంకం ఆంజనేయులు 5లక్షల, 67వేలకు దక్కించుకున్నారు.మొత్తం ఆలయానికి బహిరంగ వేలము ద్వారా వచ్చిన ఆదాయం 51లక్ష57 వేలు,ఈసందర్భంగా వేలము దక్కించుకున్న వారికి ఆలయ కమిటీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఆలయ ఈవో నర్సింలు, ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ ఇన్స్పెక్టర్ వీణదరి,రికార్డ్స్ గోపాల్,ఎలక్ట్రిషన్ ఆంజనేయులు, అనసూయమ్మ, మల్లేష్, రమేష్, రాజు, లింగం, వెంకటయ్య, నరేష్ పట్టే వెంకట్, రాములు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ను విద్యార్థులు జరుపుకున్నారు. ఆ పాఠశాలలో బాలికలు తమ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. జిల్లా కలెక్టర్ గా అనిత, డీఈవోగా శిరీష, ఎం ఈ ఓ గా అలేఖ్య, ప్రధానోపాధ్యాయులుగా మౌర్య శ్రీ, ఉపాధ్యాయులుగా ప్రశాంతి, సంధ్య, వైష్ణవి, చంద్రిక, ఆఫ్రిన్, నందిని, అఖిల, మౌనిక తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆ పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన చంద్రిక మొదటి బహుమతిని అందుకున్నారు. ద్వితీయ బహుమతిని ఐషు బేగం లు బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. కరుణాకర్, ఉపాధ్యాయులు ఆడమ్స్, శ్రీనివాస్, శారద, విమల, చంద్రకళ, రామేశ్వరి లు పాల్గొన్నారు.

# వరి చేనులో అగ్గి తెగుళ్లతో రైతుకు తీవ్ర నష్టం

### - పంటను కాపాడేందుకు రైతులకు పలు సూచనలు : మండల వ్యవసాయాధికారి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో బుధవారం మండల వ్యవసాయాధికారి మణి చందర్ మాట్లాడుతూ రైతులు వరి చేనులో అగ్గి తెగుళ్లకు చెక్ పెట్టి పంట దిగుబడి వచ్చేలా చర్యలుతీసుకోవాలన్నారు .రైతుల పొలాలను పరిశీలించి నివారణ కోసం సూచనలు చేశారు, ముందురోజు కొద్దిగా చిన్న మచ్చలు గా కనిపించే అగ్గి తెగులు మరుసటి రోజుకు మడి మొత్తం వ్యాపించి పంటను నాశనం చేస్తుంది. ఈ తెగులు రావడంతో పంటంతా ఎండిపోయి ఒట్టిగడ్డి మాదిరిగా కనిపిస్తోంది. వరి పంటపై ఏ దశలోనైనా ఇది ఆశించవచ్చు. వరి ఆకుల మీద, వెన్ను మెడ భాగాల మీద, ఆకులపై నూలుకండె ఆకారం కలిగిన గోధుమ రంగు అంచులు గల మచ్చలు ఏర్పడతాయి. మచ్చల మధ్యలో బూడిద రంగు ఉంటుంది. పిలకల కణుపుల వద్ద ఆశిస్తే ఆ ప్రదేశం వద్ద పిలక విరిగి వాలి పోతుంది. తెగులు సోకిన వెన్ను మెడ దగ్గర నల్లటి మచ్చలు ఏర్పడి వెన్ను విరిగి వేలాడుతూ కనిపిస్తుంది. తెగులు సోకిన మొక్కల్లో ఎక్కువ తాలుగింజలు ఏర్పడతాయి. ఈ తెగులు ఉధృతి ఖరీఫ్ కన్నా రబీలో ఎక్కువగా ఉండి పంటకు తీవ్ర- నష్టాన్ని కలిగిస్తుంది.అదేవిధంగా అగ్గి తెగులు నివారణకు విత్తనశుద్ధికి 1 కిలో విత్తనానికి 3 గ్రా. కార్బెండిజమ్ మందును కలిపి విత్తనశుద్ధి చేయాలి. తెగులు తట్టుకునే వంటి రకాలను రకాలను సాగుచేయాలి.అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడిన పొలాల్లో అగ్గి తెగులు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. సిఫారసు చేసిన నత్రజనిని 3-4 సార్లు వేయాలి. తెగులు సోకిన పొలంలో 5 శాతం ఆకులు నష్టపోయినచో ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా/లీ. లేదా కాసుగామైన్ 2.5 మి.లీ./లీ. లేదా ఐసోప్రోథయోలిన్ 1.5 మి.లీ./లీ . నీటిలో కలిపి పిచికారి చేయాలి. సకాలంలో జాగ్రత్తలు చేపడితే ఈ తెగులు నుండి పంటను రక్షించుకోవచ్చు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## న్యాక్ డైరెక్టర్‌గా జగదీశ్వర్‌రెడ్డి : రెండు తెలుగు రాష్ట్రాల్లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన భూమి రెడ్డి జగదీశ్వర్ రెడ్డి నేషనల్ ఆకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) రాష్ట్ర డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు బి.జగదీశ్వర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పంచాయతీరాజ్ (నీటి సరఫరా విభాగం)లో వివిధ హోదాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో పనిచేసి చీఫ్ ఇంజినీర్ గా పదవీ విరమణ చేసిన జగదీశ్వర్‌రెడ్డిని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం న్యాక్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు చేపట్టిన అనంతరం జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ న్యాక్‌లో చేరే ప్రతి ఒక్కరిలో నైపుణ్య పద్ధతులు పెంచే దిశగా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తమ శాఖ పని చేయనున్నట్లు తెలిపారు జగదీశ్వర్ రెడ్డి ది సొంత గ్రామం మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామం కాగా మేనత్త గ్రామమైన అమ్మపల్లి లోనే ఆయన బాల్యం విద్యాభ్యాసం కొనసాగింది. ఇక్కడి నుండే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో దాదాపు అన్ని డివిజన్ లలో ఏఈ.డిఈఈ.ఎస్ ఈ పనిచేసిన జగదీశ్వర్ రెడ్డిని నాక్ డైరెక్టర్ గా ప్రభుత్వం ఎంపిక చేయడంపై ఉమ్మడి జిల్లాలోని అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు జగదీశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# శ్రీపాల్ రెడ్డి గెలుపు పీఆర్టియూకి మలుపు

### -జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఢీ.శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు-టీఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపు, ఉపాధ్యాయుల విజయమని పిఆర్టియూ-టీఎస్ కు మలుపు అని జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఢీ.శేఖర్ అన్నారు. శ్రీపాల్ రెడ్డి గెలుపు నేపథ్యంలో పిఆర్టియూ సంఘం మండలశాఖ అధ్వర్యంలో బుధవారం మండలంలోని జడ్పీ హైస్కూల్ కృష్ణ,కున్సి, ముడుమాల్, గుడేబల్లూర్,కేజీబీవి పాఠశాలలో ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఆనంతరం మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా నిలిచి గెలిచిన సంఘం ఒక్క పీఆర్టియూ టీఎస్ అని అన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసిన, ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి పరిష్కారించే ఏకైక సంఘం పీఆర్టియూ టిఎస్ సంఘానికే సాధ్యమన్నారు. శ్రీపాల్ రెడ్డి గెలుపుతో ఉపాధ్యాయులందరు బుజువు చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పీఆర్టియూ సంఘం యొక్క నిబద్ధతత అలాగే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ విజయంలో పాలుపంచుకున్న పీర్టియూటీఎస్ కార్యకర్తలు, ఉపాధ్యాయులందరీకీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం ఆర్. అజయ్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుమలరావు, మండల విద్యాధికారి నిజాముద్దీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవి, నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షప్ప, యం రమేష్, పి శ్రీనివాసులు, షాహీన్, రంగారావు, సంతోషీ, మండల కార్యవర్గ సభ్యులు చంద్ర శేఖర్, కుర్మన్న, శ్రీనివాసులు, మీనా కుమారి, గాయత్రి, కలిమొద్దిన్, అర్జున్, రాజన్న, ఆనంద, ఖాసిం అలీ, నర్సిములు, నాగరాజు,లక్ష్మీ, గోపాల్, షాలిని థెరిసా, పద్మమ్మ, అశోక్, అనిత, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బాలల రక్షణ బాల్య వివాహ నిరోధక చట్టల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏదుల తహసిల్దార్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఏదుల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు బాలల రక్షణ గురించి బాల్య వివాహ నిరోధక చట్టం 2006, కేంద్రీయ దత్తత వనరుల సంస్థ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడానికి మార్గాలు, విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 0 నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా హక్కు అందించడం బాలల న్యాయ చట్టం 2017 0 నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లల యొక్క రక్షణ మరియు సంరక్షణ గురించి తెలిపే చట్టము, మానవ అక్రమ రవాణా నివారణ చట్టం 1956, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994, బాల కార్మిక నిరోధక చట్టం 1986, పిల్లలపై జరిగే లైంగిక నేరాలు నుండి రక్షించే చట్టం 2012 వంటి వాటి గురించి తెలిపే గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాచర్ల రాములు, తహసిల్దారు మల్లికార్జున మాట్లాడుతూ బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత 18 సంవత్సరాలు దాటకుండా అమ్మాయికి 21 సంవత్సరాలు దాటకుండా అబ్బాయికి వివాహం చేయరాదు అని ఎక్కడైనా బాల్యవివాహము జరుగుతున్నది అని తెలిస్తే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారిపై కేసు నమోదు చేయబడుతుంది. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని చదువు మధ్యలో ఆపేయకుండా చూడాలని ,పిల్లల్ని పనిలో పెట్టుకోవడం కూడా నేరమని తెలియజేశారు. బాలల పైన ఎవరు లైంగిక వేధింపులకు పాల్పడవద్దని అలా చేసినవారికి పోక్సో చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యకైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి సురేందర్, గిర్దావర్ భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్ అరుణ, జూనియర్ అసిస్టెంట్లు భరత్, తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎంఎల్ఏ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి చంద్రయ్య అనారోగ్యంతో మరణించడంతో బుధవారం దేవర్ కద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి అంత్యక్రియల కోసం ఆర్థిక సాయంను పంపగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబానికి అందజేశారు. మృతదేహానికి నివాళు లర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి జి. విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ హమ్మద్, మండల సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ శరత్ కుమార్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జి. శ్రీనివాస్ రెడ్డి. సీనియర్ నాయకులు రాములు, మదనాపూర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, విలేజ్ ప్రెసిడెంట్ పరశురాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు హనుమంతు, మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రేమ్ కుమార్, టి.రమేష్, మాజీ విలేజ్ అధ్యక్షుడు జగదీష్ చారి, వేగనాద్, మోహన్, రంగారెడ్డి ఎల్లన్న, శేఖర్ సాగర్, బాబు, దాసరి రాములు, కుమ్మరి రవి, పౌలు, రవి, రామన్న ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన అడ్డాకుల ఏ సోపు మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అభయస్తం భరోసా పథకం కింద 5000 రూపాయలు ఆర్థిక సహాయం కింద పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని మాజీ సర్పంచ్ లోకా రెడ్డి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవత దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ అంకుర్ నరసింహ సుందర్ రాజ్ ముచ్చుమారి లాజర్ భాను బుడ్డయ్య నరసింహ మహేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునిగళ్ళ ప్రవీణ్ తదితరులున్నారు

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** ఈద్గాన్ పల్లి గ్రామంలో రామని జంగమ్మ(55) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన అడ్డాకుల ఏ సోపు (50) ఇంటి ముందర ఉన్న నీటి సంపులో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు బుధవారం ఉదయం ఇంటి ముందరన్న నీటి సంపులో ప్రమాదవశాత్తు పడి గా ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి బయటికి తీశారు ఇతనికి భార్య కొడుకు కూతురు ఉన్నారు

## సాగు చేస్తే పంటలకు పురుగుల మందు పై అవగాహన సదస్సు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బుధవారం రోజు రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సులో భాగంగా రైతులు పురుగుల మందుపై క్రెందియ సమగ్ర సస్యరక్షణ కేంద్రం సిఐపిఎంసి హైదరాబాద్ ఇన్చార్జి సునీత వారి ఆధ్వర్యంలో మిరప మొక్కజొన్న వరి ఇతర రబ్బి పంటల్లో సస్య సంరక్షణలో భాగంగా రెండు రోజులు హెచ్ఆర్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంటతెగుళ్లపై తగుచర్యలపై ఎన్‌పిఎస్ఎస్‌అనే మొబైల్‌ఆప్ ద్వారా ఏ విధంగా ఉపయోగించాలో పంటల మార్పిడి ఎర్ర పంటలు మిత్ర పురుగుల గురించి విత్తన శుద్ధి ఉపయోగాల గురించి పురుగుల మందుల వాడకంలో తగు జాగ్రత్తలు పాటించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ వెంకట్ రెడ్డి. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఉదయ్ శంకర్. బసవన్నప్ప. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్. మండల వ్యవసాయ అధికారి రహిమన్. విస్తరణ అధికారి పరశురాం వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్ మైసమ్మను దర్శించుకున్న డీఐజీ చౌహాన్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రఖ్యాతిగాంచిన శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మను డిఐజి చౌహాన్ బుధవారం దర్శించుకున్నారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఆలయ ఈవో నరసింహులు దగ్గరుండి డిఐజి చౌహాన్ చేత మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు, ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వీణదరి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబానికి కార్పస్ ఫండ్, ఫ్లాగ్ ఫండ్ చెక్ లను అందజేసిన జిల్లా ఎస్పీ



**గద్వాల మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ కార్పస్ ఫండ్ క్రింద 50,000/- రూపాయల చెక్‌ను, ఫ్లాగ్ ఫండ్ క్రింద 10,000/- రూపాయాల చెక్‌ను అందజేసారు. జిల్లా పరిదిలోని కేటీ దొడ్డి పోలీస్ స్టేషన్ లో మహిళ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుమారీ శ్రావణి గత సంవత్సరం సెప్టెంబరు నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి తల్లీ దండ్రులు ఇంద్రమ్మ, ఈశ్వరయకు కార్పస్ ఫండ్ క్రింద 50,000/- రూపాయాల చెక్ ను, ఫ్లాగ్ ఫండ్ క్రింద 10,000/- రూపాయాల చెక్ ను జిల్లా ఎస్పీ అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను తెలుసుకొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏ ఓ ని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ. ఓ సతీష్ , సూపరింటెండెంట్ నాగేంద్ర%శీ% పాల్గొన్నారు.

## ఘనంగా నాగయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం



**రాజాపూర్ మేజర్ న్యూస్:** రంగారెడ్డి గూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.నాగయ్య ఉద్యోగ పదవి విరమణ సన్మానోత్సవం సందర్భంగా ,విశ్వకర్మ మినీ ఫంక్షన్ హాల్ బస్ స్టాప్ దగ్గర.పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికంగా, వివిధ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మల్దకల్ మెజర్ న్యూస్:** విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకువెళ్లడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచ్చనిమైనదిని ప్రధానోపాధ్యాయులు మహేష్ అన్నారు. జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులలో ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను ఉపయోగిస్తూ, ప్రయోగాల ద్వారా చక్కగా బోధించారు. జిల్లా కలెక్టర్ గా శిరీష, డి ఈ ఓ పవన్, ఎంఈఓ సతీష్, ప్రధానోపాధ్యాయులుగా అఖిల తో పాటు 34 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రను పోషించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ హెచ్ఎం మహేష్ మాట్లాడుతూ జీవితము లో ప్రతి ఒక్కరూ పాఠశాల గడిపిన కాలం ఎంతో అమూల్యమైనదని విద్యార్థులు అందరూ పదవ తరగతి వార్షిక పరీక్షలో మంచి ఉత్తీర్ణత శాతము సాధించవలసినదిగా విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎడ్యుకేషన్ మినిస్టర్ గా వి అనిల్ కుమార్, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ గా అనసూయ, ప్రిన్సిపల్ సెక్రెటరీగా సుప్రియ, డిస్టిక్ కలెక్టర్ గా శృతి, డిప్యూటీ కలెక్టర్గా భవ్య శ్రీ, డీఇ ఓ గా శ్రావణి, డిప్యూటీ డిఇఓ గా శ్రీలక్ష్మి, ఎంఈఓ గా అరుణ జ్యోతి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా అనూష, హెడ్మాస్టర్ గా ఎస్ భార్గవి విధులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహ చారి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు హెచ్ఎంటి విజయ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు జిల్లా విద్యాధికారిగా స్నేహ మండల విద్యాధికారిగా జ్యోతి ప్రధాన ఉపాధ్యాయురాలుగా సింధుజ మరో 16 మంది విద్యార్థినిలు వ్యవహరించారు చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి శారద రెండో బహుమతి రజిత మూడో బహుమతి ప్రణీత గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రమాదేవి చెన్న పద్మ వీరమణి సునీతాదేవి ప్రవీణ లక్ష్మీ మహేశ్వరి తదితరులున్నారు

## నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**రాజాపూర్ మేజర్ న్యూస్.:** సింగమ్మగూడ తాండ లో సబావట్ రెడ్యా నాయక్ కూతురు చిట్టి నిర్చితార్థం వేడుకలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వినికిడి యంత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్** : ప్రపంచ వినికిడి దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత క్యాంపుల్లో భాగంగా బుధవారం సాయంత్రం మహబూబ్నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వినికిడి యంత్రాలను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సంపత్ కుమార్ సింగ్, ఈఎన్టి విభాగపు వైద్యులు రాఘవేందర్ బెజుగం, ఆడియోలజిస్ట్ సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకాలను వంద శాతం పూర్తిగా గ్రౌండింగ్ చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోని 16 రకాల యూనిట్ల గ్రౌండింగ్ వంద శాతం పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారులతో మహిళా శక్తి పథకం యూనిట్ల లక్ష్యం, బ్యాంక్ లింకేజీ రుణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలోని 16 రకాల యూనిట్ల గ్రౌండింగ్ 100శాతం పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరు లోపు ఇందిరా మహిళా శక్తి పథకం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రూ.30 కోట్ల లక్ష్యాన్ని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. అదేవి ధంగా, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రూప్ యూనిట్లు అదేవిధంగా వ్యక్తిగత యూనిట్లు సంబంధిత బ్యాంకు వారి సహకారంతో మంజూరు చేయించి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, డీపీఎం భాషా నాయక్, ఏఎల్డిఎం సాయి తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** స్టేట్ హెూం ఆవరణలోని శిశుగృహను మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. శిశుగృహ చిన్నారులను ఆహ్లాదకర వాతావరణంలో పెంచేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శిశు గృహ లో వేస్తున్న పెయింటింగ్, చిన్నారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న పార్కు, ఆట వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు గృహ చిన్నారులకు ఉపయోగపడేలా చిత్రాలు వేయాలని సూచించారు. ప్రతిరోజు పిల్లలని పార్కులో ఆడించాలని తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న చిల్డ్రన్ హెూమ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగంగా నాణ్యవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ జరీనా బేగం, సిడిపిఓ శైలజ శ్రీ, డి సి పి ఓ నర్మద, పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సుకు ప్రభుత్వ ఆమోదం

**- 2000 లీటర్ల త్రాగునీటి ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభం**

**- సివిల్స్ ఫౌండేషన్ కోర్స్ కు స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన 180 మంది విద్యార్థుల జాబితా విడుదల**





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ ఫౌండేషన్ కోర్సులో భాగంగా రెండవ బ్యాచ్ లో స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన 180 మంది విద్యార్థుల జాబితాను ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బుధవారం విడుదల చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఎన్నం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ,ప్రతి ఒక్కరు కూడా పేపర్ చదవడం నేర్చుకోండి పేపర్ లోని ఆర్టికల్స్ కట్ చేసి పెట్టుకోండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాలపై అవగాహన ఏర్పడుతుంది. వీటితోపాటు రెఫరెన్స్ బుక్స్ ను మూడు లేదా నాలుగు సంవత్సరాల పాటు ఇలాగే చదివితే మీరు అనుకున్న ఐఏఎస్, ఐపీఎస్, ప్రొఫెసర్, టీచర్ ,కానిస్టేబుల్ వంటి ఎన్నో పోటీ పరీక్షలలో పాల్గొని ఉద్యోగాలు సంపాదించవచ్చు. అలాగే మీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కోర్సుకు ప్రభుత్వం ఆమోదం తెలపడం జరిగింది. ఇంకొన్ని రోజుల్లో ప్రారంభించడం జరుగుతుంది. దీని ద్వారా కూడా ఎన్నో ఉపాధి అవకాశాలు సద్వినియోగపర్చుకోవచ్చు అదేవిధంగా బీసీ స్టడీ సర్కిల్ నిర్వహించే సివిల్స్ ఫౌండేషన్ కోర్సు రెండవ బ్యాచ్కు చెందిన స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా సెలెక్ట్ అయినా 180 మంది విద్యార్థుల జాబితాను విడుదల చేయడం జరిగింది. ఇక్కడ సివిల్స్ కోచింగ్ ఇస్తున్న 21వ శతాబ్దపు అకాడమీ వారికి మీరు ఎండాకాలంలో కూడా ఆన్లైన్లో క్లాసులు నిర్వహించడానికి ఇదే సెమినార్ హాల్లో డిజిటల్ బోర్డును ఏర్పాటు చేస్తాం అంటూ ఇంకా మీ కళాశాలలో చదువుతున్న దాదాపు 3,000 మంది విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను అన్నింటినీ ఏర్పాటు చేస్తానని, మీకు కావాల్సిన సివిల్స్ మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు,లెక్చ రర్స్ తో పాటు ప్రభుత్వ అధికారుల సహకారంతో మీరంతా కష్టపడి మన మహబూబ్నగర్ జిల్లాను చదువులో, సాంస్కృతిక కార్యక్రమాల్లో,క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని మేమంతా ఆశిస్తున్నాం అంటూ మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,మనిషికి ఆహారం కంటే అత్యంత ప్రధానమైనది నీరు మా కళాశాలలో 3000 మంది విద్యార్థులకు సరిపోయే రెండు వేల లీటర్ల త్రాగునీటి ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే ప్రారంభించారు.అడిగిన వెంటనే 5 తరగతి గదులను ఏర్పాటు చేయించడం జరిగింది .అలాగే బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నిర్వహించే గత 75 రోజులుగా సివిల్స్ ఫౌండేషన్ కోర్సులో భాగంగా 480 మంది విద్యార్థుల కు శిక్షణ ఇవ్వడం జరిగింది మళ్లీ రెండవ బ్యాచ్లో 180 మంది విద్యార్థులకు ఈ రోజు నుండి శిక్షణ ఇవ్వబోతున్నాం అంటూ మన స్థానిక ఎమ్మెల్యే విద్య పట్ల అత్యంత శ్రద్ధ వహించే ఎమ్మెల్యేగా యెన్నం.శ్రీనివాసరెడ్డి ఉండటం నిజంగా మా 3,000 మంది విద్యార్థినుల ద్వారా 30 వేల కుటుంబాల్లో ఆర్థిక స్థితిగతులు మారబోతున్నాయంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్,మద్దిలేటి, అనిత పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే జి. మధుసూదన్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతో పాఠశాలలో మౌలిక వసతులు పెరిగి నాణ్యమైన విద్య అందుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లో జీఎంఆర్ సేవా సమితి ద్వారా ప్రత్యేకంగా తయారు చేయించిన స్టడీ మెటీరియల్, కాలిన నడకన వచ్చే విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, పాఠశాలలో మౌలిక వసతులను పట్టించుకోలేదని, పదేళ్ల పాలనలో టీచర్ల నియామకాలను చేపట్టలేదని, విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతో పాటు 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, 15 ఏళ్ల తర్వాత సుమారు 19,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, స్కూలు ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ చేశామని అన్నారు పదేళ్లలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలని, పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు సంబంధించిన 11 మంది లబ్ధిదారులకు రెండు లక్షల ముప్పై వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు కార్యక్రమంలో వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, జానంపేట నాగరాజు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757